ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.14.12.2024 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో పరిస్థితులను స్వయంగా అంచనా వేయడానికి ముఖ్యమంత్రి సహా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ రోజు గురుకుల పాఠశాలను సందర్శించి కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
2. రాష్ట్రంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కోసం ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.
3. ఒప్పంద ఆక్జిలరీ నర్స్ మిడ్ వైవ్స్ కార్యకర్తలకు ఉద్యోగ భద్రతతో పాటు వారిని పూర్తిస్థాయి సిబ్బందిగా క్రమబద్దీకరించేందుకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చారు.
4. నిరంతరం మారుతున్న యుద్ధ రీతులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవాలని ఎయిర్ చీఫ్ మార్షల్ AP సింగ్ ఫ్లైట్ క్యాడెట్స్ కు పిలుపునిచ్చారు.

------------------------

**CM GURUKULA**

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో పరిస్థితులను స్వయంగా అంచనా వేయడానికి ముఖ్యమంత్రి సహా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ రోజు గురుకుల పాఠశాలను  సందర్శించారు. ఈ సందర్భంగముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా మొయినాబాద్- చిలుకూరులోని గురుకుల పాఠశాలను సందర్శించి కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. ఈ మెనూ రాష్ట్ర వ్యాప్తంగ9 అన్ని గురుకు పాఠశాలలో అమలు కానుంది.  ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విద్యార్థుల్లో నైపుణ్యాలను అబివృద్ధి పరిచి వారిని తెలంగాణ రాష్ట్ర పునర్ నిర్మాణంలో భాగస్వాములు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రైవేట్ శిక్షణ సంస్థల్లో చదివిన విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల కంటే ప్రతిభావంతులు అనే అపోహను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రమిస్తోందన్నారు. గురుకుల పాఠశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ సాధించారని ఆయన గుర్తు చేశారు.  ఈ సందర్భంగా టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం, మాజీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి గురుకుల పాఠశాలలో చదివిన వారేనని ఉదహరణగా తెలిపారు. మొత్తం విద్యా వ్యవస్థను పూర్తిగా సంస్కరించి ప్రమాణాలను పెంచాలని తమ ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని,  గురుకుల పాఠశాలలో ఆహారం అందించే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

**PN**

---------------------------

**భట్టి విక్రమార్క**

రాష్ట్రంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కోసం ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఈ రోజు ఉప ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ లోని మహాత్మాజ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీనివల్ల ప్రభుత్వానికి ఖజానాపై భారం పడినప్పటికి విద్యార్థుల భవిష్యత్తు కోసం కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.

**PTC, Khammam**

---------------------------

**GLOBAL MADIGA**

హైదరాబాద్ లో ఈ రోజు నిర్వహించిన గ్లోబల్ మాదిగ డే సంబరాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగలకు న్యాయంగా రావల్సిన ఫలాలను అందేలాగ తమ ప్రభుత్వం చూస్తుందని అన్నారు. మాదిగలకు ఫలాలు అమలు చేయడంలో కొంత ఆలస్యం అయినా వారికి తప్పక న్యాయం చేస్తామని, ఆ బాధ్యత తనదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ విధానం స్పష్టంగా తెలియజేసిందని తెలుపుతూ, ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తూచా తప్పకుండా తమ ప్రభుత్వం అమలు చేస్తుందని శాసనసభ వేదికగా ప్రకటించినట్లు గుర్తు చేశారు. తెలంగాణ

సమస్యలా ఈ సమస్య జఠిలం అయిందని కానీ మాదిగ సోదరుల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**PN**

---------------------------

**ANM**

ఒప్పంద ఆగ్జిలరీ నర్స్ మిడ్ వైవ్స్ కార్యకర్తలకు ఉద్యోగ భద్రతతో పాటు వారిని పూర్తిస్థాయి సిబ్బందిగా క్రమబద్దీకరించేందుకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ హామీ ఇచ్చారు. **ANM** ఉద్యోగుల క్రమబద్దీకరణకు సంబంధించి వారితో మంత్రి పూర్తి చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అంశం న్యాయ స్థానం పరిధిలో ఉందని ముందుగా నిర్ణయించిన ప్రకారం రెగ్యూలర్ ఎఎన్ఎం ఉద్యోగాల కోసం రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణలో ఒప్పంద ఎఎన్ఎం కార్యకర్తలకు 30 మార్కులు వేయిటెజ్ తో పాటు వయస్సు విషయంలో సడలింపు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగాల సంఖ్యను పెంచాలనే వారి డిమాండ్ కు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి కార్యాలయం ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది.

**PN**

-----------------------------

**నాగర్‌కర్నూల్ జిల్లా**

డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపుతో రాష్ట్రంలో గురుకులాలతో పాటుగా బీసీ, ఎస్టీ, ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు ప్రయోజనం

చేకూరుతుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో కామన్ డైట్ ప్లాన్ ను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినిలు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అంతకుముందు అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ....వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతోనే విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలు 500 కోట్లు రూపాయల నిధులు కేటాయించామన్నారు.

**PTC**

-------------------------

**సూర్యాపేట మైనారిటీ గురుకుల పాఠశాల**

సూర్యాపేట జిల్లా కోదాడలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో పెరిగిన మెస్ చార్జీల కాస్మెటిక్ చార్జీల పెంపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా Standardization for DIET, kitchen and storage protocol పుస్తకాన్ని ఆవిష్కరించారు. గత ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు పెద్దపీట వేస్తుందన్నారు.

**Suryapet/PTC**

---------------------------

**KARIMNAGAR**

అందరికీ ఉచిత విద్య, వైద్యం అందించడమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని విద్యార్థుల వసతి గృహాల్లో కామన్ డైట్ మెనూ అమలు చేయడంలో భాగంగా కరీంనగర్ జిల్లాలోని మానకొండూర్ మండలం దేవంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో కొత్త మెనూ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

**PTC**

---------------------------

**C P**

గురుకులాల్లో పరిస్థితులను స్వయంగా అంచనా వేసే కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీ.వి. ఆనంద్ బాగ్ లింగంపల్లిలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ముషీరాబాద్ ను సందర్శించారు. అక్కడ ఆయన విద్యార్థినిలకు లభిస్తున్న సదుపాయాలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న బ్రేక్ ఫాస్ట్, లంచ్, స్నాక్స్, డిన్నర్ లలో ఆహార రకాల గురించి ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు.

**PN**

---------------------------

**AIR FORCE**

భారత వాయుసేనలోని వివిధ విభాగాలలో శిక్షణ ముగించుకున్న 200 మంది ఫైగా ఫ్లైట్ కాడెట్స్ కు చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ AP సింగ్ వింగ్స్

ప్రదానం చేశారు. హైదరాబాద్ సమీపంలోని ఎయిర్ ఫోర్స్ అకాడమీలో శిక్షణ ముగించుకున్న ఫ్లైట్ క్యాడెట్స్ ఈ ఉదయం చేసిన పాసింగ్ అవుట్ పెరేడ్ ను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిరంతరం మారుతున్న యుద్ధ రీతులు, విస్తరిస్తున్న వైమానిక దళ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. అంతకుముందు, ఫ్లైట్ కేడెట్లు నిర్వహించిన కవాతుకు పరాగ్ ధనకర్ నేతృత్వం వహించారు. అకాడమీ డైరెక్టర్ శిక్షణ ముగించుకున్న ఫ్లైయింగ్ ఆఫీసర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సారంగ్ హెలికాప్టర్లు, సూర్యకిరణ్, సుఖోయ్ యుద్ధ విమానాలు చేసిన విన్యాసాలూ సందర్శకులను అబ్బుర పరిచాయి.

**MSL**

---------------------------------

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుకుంట గ్రామంలోని కొండరెడ్లకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఈరోజు జిల్లా లోని దమ్మపేట మండలంలో పూసుకుంట గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

**PTC**

--------------------------------

**కామన్ డైట్ కార్యక్రమం ప్రారంభం**

కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డివి శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

**పిటిసి ఆసిఫాబాద్ జిల్లా**

-------------------------

**సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్లాన్**

విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని రెసిడెన్షియల్ స్కూల్ , కోరుట్ల మండలం పెద్దాపురం గురుకుల పాఠశాల - మల్యాల మండలం తాటిపెల్లి రెసిడెన్షియల్ స్కూల్ వసతి గృహాలలో డైట్ ప్లాన్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

**పీటీసీ జగిత్యాల జిల్లా**

--------------------

**సంస్థస్ నారాయణపురం**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థన్ నారాయణపురం మండలం లోని గురుకులంను జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాజపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను, వసతి గృహాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నలు సందర్శించారు. 40% మెస్ చార్జీలు పెంచతంతో ఇక విద్యార్థులకు అందించే భోజనంలో ఇబ్బందులు ఉండవని తీన్మార్ మల్లన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

**పీటీసీ యాదాద్రి భువనగిరి**

--------------------------

**GROUP-2**

రేపు, ఎల్లుండి జరగనున్న గ్రూప్-2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఓ.ఎం.ఆర్ పద్ధతిలో జరిగే ఈ పరీక్ష కోసం రాష్ట్ర వ్యాప్తంగా 13 వందల 68 కేంద్రాలు ఏర్పాటు చేసింది. 783 గ్రూప్ -2 పోస్టుల కోసం నోటిఫికేషన్ విడుదల చేయగా, సుమారు 5 లక్షల 52 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

**PN**

-----------------------------------

**KVS Foundation Day**

తిరుమలగిరిలో ఈరోజు కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (KVS) 62వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘటనన్‌లోని విశ్రాంత ఉపాధ్యాయులు 1963లో KVS ప్రారంభమైనప్పటి నుండి దాని వారసత్వం, విజయాలకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలతో

గత స్మృతులను గుర్తు చేశారని, కేంద్రీయ విద్యాలయాలలో యువ మేధావులను రూపొందించడంలో కీలక పాత్రను పోషించారని అధికారిక ప్రకటన పేర్కొంది.

**MSL**

---------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 14th DECEMBER 2024**
**SDP:BSR (Released at 15:55 ) PAGE NO: 01.**

**C M :**

Chief Minister Revanth Reddy visited Social Welfare Residential School at Chilkoor in Moinabad mandal and launched "Uniform Diet Program" for all schools today. Speaking on the occasion, Chief Minister said State Government is endeavoring to upgrade the skills of the students and make them partners in the reconstruction of Telangana State. He said his Government is working hard to remove misconception that students of the private institutions are more talent than government schools. He recalled many students who studied in residential schools have been selected as IAS and IPS officers and quoted the names of TGPSC Chairman B Venkatesham and former Commission Chairman Mahendar Reddy who studied in residential schools in the State. He said Government is moving forward with a firm resolve to completely reform the education system and raise the standards. He said there is a need to take precautions on providing food to students in residential schools and stop recurrence of food poisoning incidents. He instructed the officials to provide funds through green channel. He highlighted setting up of Mess Management committees with the students and ordered officials to empower the students to monitor food they consume every day. He appealed to students to excel in sports and hone the skills. It may be recalled State government has decided to conduct surprise checks in social welfare

hostels across the State to gain first-hand information about their conditions. Ministers, MLAs and MLCs,Chief Secretary Santhi Kumari and senior bureaucrats conducted surprise inspections in areas allotted to them. 21 PN

**C P :**

As part of the programme, Hyderabad Police Commissioner C. V. Anand visited the Telangana Minorities Residential Girls School Musheerabad at Bagh Lingampally. He inquired about the problems of the students there and the facilities available to them. He discussed with the principal about the breakfast, lunch snacks and dinner being provided to the students and inquired about the type of diet being provided to the students. Principal Vanishree and deputy director Social Welfare Department, Dr. Challa Devi were present. 07 54 PN

**AIRFORCE:**

Chief of the Air Staff, Air Chief Marshal Amar Preet Singh today exhorted the newly commissioned officers to be future leaders and commanders. Speaking after reviewing the passing out parade at the Air Force Academy at Dundigal near Hyderabad, Air Chief Marshall said the flying officers are the future leaders and commanders, not just air warriors, and they will chart the destiny of the Indian Air Force. He urged them to uphold the core values of the Indian Air Force, its mission, integrity and excellence. Over 200 flight cadets of various departments of the Indian Air Force, Indian Navy and Coast Guards besides one officer from friendly countries have completed their pre-commissioning training at the Air Force Academy graduated today. The parade also witnessed the commissioning of the first batch of Weapon Systems Branch officers into the IAF. During the ceremony, the Air Chief Marshal conferred the ‘President’s Commission’ on the

graduating trainees and presented the wings and brevets to flight cadets. 13 MSL

**GLOBAL MADIGA :**

Chief Minister Revanth Reddy said his government will not mete out injustice to Madiga and ensure the community gets its due share. Participating in " Global Madiga Day " celebrations in Hyderabad today, Chief Minister said though it may take some time but the government will definitely render justice. He said it will be his responsibility to do justice to the Madiga community in his government and added the SC categorization issue has become complicated like statehood for Telangana. He however, said the government will take a decision respecting aspirations of the community people. He said his government provided opportunities for Madiga community by appointing them Vice Chancellors and member of Education Commission. He pointed out Pagidi Pati Devaiah has been nominated as Director of the Skill University Board. 11 PN

**GROUP-2 :** The Telangana Public Service Commission is all set to conduct examinations for the recruitment of 783 Group-2 service posts from tomorrow for two days. About 1,368 examination centers have been established across the State, The exam will be by Optical Mark Recognition (OMR) method for assessment. The
examinations will consist of four papers, each carrying a weight of 150 marks, totaling 600 marks. 05 T&U:83 PN



**A N M :**

State Health minister C Damodar Raja Narasimha today assured contract Auxiliary Nurse Midwives (ANMs) of job security following appointment of regular staff. The health minister held a detailed discussion with contract ANMs on regularisation of their jobs. The Minister clarified that the matter is under judicial review and confirmed the scheduled written examination for regular ANM

positions will be held as per the plan. The minister said that 30 marks will be awarded to contract ANMs as weight age in the recruitment process. The minister also responded positively to their demand for increase in posts, an official statement from Minister’s office said. 08

91 PN

**H E A D L I N E S**

01.The Lok Sabha takes up special discussion on the glorious journey of 75 years of the Constitution of India.

02.Chief Minister Revanth Reddy visits Social Welfare Residential School at Chilkoor in Moinabad mandal and launches "Uniform Diet Program" for all schools in the State.

03.State Health minister Damodar Raja Narasimha assures contract Auxiliary Nurse Midwives of job security following appointment of regular staff.

04.Chief of the Air Staff, Air Chief Marshal Amar Preet Singh exhorts the newly commissioned officers to be future leaders and commanders.

**O R D E R**

CONSTITUTION → C M → GLOBAL MADIGA →

/////BREAK//// → GROUP-2 → ALLU ARJUN
→

A N M → AIR FORCE → C
P →

S C R → AND OTHER ITEMS ( IF ANY) →